


బుధవారం 14 అక్టోబర్ 2026 పేజీలు : 8

# జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్పుపై రైతుల నిరసన




# ప్రజా సంక్షేమాని కి పార్టీ బలోపేతానికి కృషి సల్పాలి



## ఉమ్మడి జిల్లా నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

**ఖానాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్లను దేశ రాజధాని ఢిల్లీలోఉమ్మడి జిల్లా నాయకులు సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలని అలాగే కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పటిష్టానికి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సంక్షేమ పథకాలు ఒకవైపు పార్టీ ఒకవైపు రెండు కళ్ల లాంటివని ఈ రెండింటిని సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్లు సూచించినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ ఢిల్లీ నుండి మంగళవారం ఫోన్ ద్వారా "ప్రజా జ్యోతి" కి తెలిపారు

# సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలి




ఈ నెలాఖరులోగా నిర్ణయం తీసుకోకుంటే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేత దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ ల తాజా హెచ్చరిక

# వాయిపేట ఆదివాసీ గిరిజనులపై పోలీసుల పంజా




విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన 20 మంది నిందితుల అరెస్ట్
గంజాయి కేసు దర్యాప్తుకు వెళ్లిన పోలీసులపై రాళ్లు, కర్రలతో దాడి

ఐదుగురు పోలీసులకు గాయాలు ప్రభుత్వ పోలీసు వాహనం ధ్వంసం
సోమవారం ఏడుగురు, మంగళవారం మరో 13 మంది అరెస్ట్

# జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్పుపై రైతుల నిరసన

## రైతులకు న్యాయం చేయాలి.. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** జాతీయ రహదారి 63 అలైన్‌మెంట్ మార్పుతో నష్టపోతున్నామని ఆరోపిస్తూ బాధిత రైతులు మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రతులను చేతబట్టి ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు తులా మధుసూదన్‌రావు మాట్లాడుతూ, గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులకు మంచిర్యాల నియోజకవర్గంలో రైతులకు జరుగుతున్న అన్యాయం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆందోళనలు చేసే కాంగ్రెస్ నాయకులు ఇక్కడి రైతుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బడా పెట్టుబడిదారులకు, కొంతమంది దళారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను, సంబంధిత మంత్రిని తప్పుదోవ పట్టించి రహదారి అలైన్‌మెంట్‌ను మార్చారని ఆయన ఆరోపించారు. ఈ మార్పులో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రధాన పాత్ర పోషించారని విమర్శించారు. రెక్కాడితే గానీ డొక్కాడని రైతుల జీవితాలను దెబ్బతీసేలా బ్రౌన్‌ఫీల్డ్ రహదారిని గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా మార్చేందుకు కొంతమంది దళారులతో చేతులు కలిపారని ఆరోపించారు. తాము బీజేపీ పార్లమెంట్ సభ్యుడితో కలిసి ఢిల్లీకి వెళ్లి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను కలిసినప్పుడు అలైన్‌మెంట్ విషయంలో తప్పు జరిగినట్లు అధికారులు గుర్తించారని మధుసూదన్‌రావు తెలిపారు. అయితే, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు సిఫారసు చేస్తే రహదారి అలైన్‌మెంట్‌ను తిరిగి బ్రౌన్‌ఫీల్డ్ విధానంలోకి మారుస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ స్థానిక పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ రైతుల పక్షాన నిలబడి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేదా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు లేఖలు రాయడం లేదని విమర్శించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి చేసిన తప్పును సమర్థించేలా వ్యవహరిస్తూ రైతులకు మరోసారి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ పార్టీ నాయకులు మంచిర్యాల నియోజకవర్గంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై స్పందించకపోతే, ఇదే రాజ్యాంగ ప్రతులను చేతబట్టి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేపట్టి రాహుల్ గాంధీని ప్రశ్నిస్తామని హెచ్చరించారు. ఆ పరిస్థితి రాకముందే రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, స్థానిక ఎంపీగా కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు నాయకుడు లగిశెట్టి రాజమౌళి మాట్లాడుతూ, తమను వంచించిన నాయకులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కొంతమంది నాయకులు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తుల నుంచి వచ్చిన సొమ్ములకు లొంగి, ఢిల్లీలో పైరవీలు చేసి తమ జీవితాలతో చెలగాటమాడుతూ రహదారి అలైన్‌మెంట్‌ను మార్చారని ఆరోపించారు. తమకు ద్రోహం చేసిన నాయకుల రాజకీయ భవిష్యత్తును కూడా తామే మారుస్తామని హెచ్చరించారు. రైతులకు అన్యాయం చేయడమే కాకుండా, కొంతమంది దళారులు రాజకీయ పార్టీల ప్రతినిధుల ముసుగులో ఉంటూ తమకు మద్దతుగా నిలిచే నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలిచే నాయకులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని తెలిపారు. రైతులకు ద్రోహం చేసిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన దళారుల పేర్లను, వారి వ్యవహారాలను త్వరలోనే బయటపెడతామని హెచ్చరించారు. పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ఇప్పటికైనా రైతులకు అండగా నిలవాలని రాజమౌళి కోరారు. తమకు ఓట్లు వేసి గెలిపించిన రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను బ్రౌన్‌ఫీల్డ్ రహదారి విధానంలోకి మార్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు అన్యాయం జరిగిందనే అపవాదు కాంగ్రెస్ పార్టీకి రాకుండా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తులా మధుసూదన్‌రావు, కర్రె లచ్చన్న, గంధ శ్రీనివాస్, సురేందర్‌చారితో పాటు రైతు నాయకులు లగిశెట్టి రాజమౌళి, చెల్లా వెంకటేష్, కస్తూరి మల్లేష్, బొలిశెట్టి తిరుపతి, పరమేష్, మాజీ ఎంపీటీసీ తిరుపతి, దాస్య నాయక్, శంకర్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# వాస్తవ లాభాలు ప్రకటించకుండా కార్మికులకు అన్యాయం

**లాభాల వాటాను 35 శాతానికి పెంచాలి**

**ఏఐటీయూసీ నాయకుల డిమాండ్**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వాస్తవ లాభాలు రూ.2,020 కోట్లు వచ్చినప్పటికీ, వాటిని ప్రకటించకుండా అంకెల గారడీ చేసి రూ.1,754 కోట్ల లాభాలు మాత్రమే చూపించారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు ఆరోపించారు. వాస్తవ లాభాలను వెల్లడించకుండా కార్మికులకు లాభాల వాటా ప్రకటించడం కార్మికులను మోసం చేయడమేనని వారు విమర్శించారు. గత సంవత్సరం ప్రకటించిన లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా ఇచ్చారని, ఈ ఏడాది కూడా కనీసం ఒక్క శాతం కూడా పెంచకుండా అదే 34 శాతం వాటాను ప్రకటించడం పట్ల కార్మిక వర్గం తీవ్ర అసంతృప్తితో ఉందని పేర్కొన్నారు. వెంటనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను ప్రకటించి, కార్మికులకు 35 శాతం లాభాల వాటా అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను విస్మరిస్తోందని ఏఐటీయూసీ నాయకులు ఆరోపించారు. గుర్తింపు పొందిన కార్మిక సంఘాన్ని సంప్రదించకుండానే లాభాల వాటాను ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. గుర్తింపు సంఘం నాయకులను సమావేశానికి ఆహ్వానించి ఉంటే వాస్తవ లాభాలపై చర్చ జరిగి, లాభాల వాటా శాతాన్ని పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే వారిని పిలవలేదని వారు ఆరోపించారు. కార్మికులు ఇలాంటి పరిణామాలను గమనించాలని, పాలక ప్రభుత్వాలు, ప్రభుత్వ అనుబంధ ట్రేడ్ యూనియన్ల నాయకత్వాలు సైతం కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు పాల్పడే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించాలని వారు కోరారు. రాబోయే రోజుల్లో కార్మికులకు వ్యతిరేకంగా ఎవరైనా చర్యలకు పాల్పడితే, వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ప్రకటనలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, ఉపాధ్యక్షులు కొట్టె కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య పాల్గొన్నారు.



# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వాలి కార్మిక గర్జన సభలో స్పష్టమైన ప్రకటన చేయాలి

**బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకత్వాలకు విజ్ఞప్తి**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):**గోదావరిఖనిలో నేడు బుధవారం బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన సభలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావులకు విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, 1998లో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రతి మూడేళ్లకోసారి మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కోల్ మైన్స్ పెన్షన్‌ను పెంచాల్సి ఉన్నప్పటికీ, గత 28 ఏళ్లుగా ఒక్క పైసా కూడా పెంచకపోవడంతో సింగరేణి పరిధిలో సుమారు 80 వేల మంది, కోల్ ఇండియా వ్యాప్తంగా ఐదు లక్షల మంది బొగ్గు పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అందించే ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందుతున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ సమస్యపై బీఆర్ఎస్ నాయకత్వం చొరవ తీసుకొని, బొగ్గు పెన్షనర్ల పెన్షన్ పెంపునకు సంబంధించి రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపేలా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సీఎంఆర్‌పీఎస్ హెల్త్ కార్డు కోసం అధికారులు రూ.40 వేలు, విశ్రాంత ఉద్యోగులు కూడా రూ.40 వేలు చెల్లించినప్పటికీ,




అధికారులకు రూ.25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు కల్పిస్తూ, విశ్రాంత ఉద్యోగులకు మాత్రం రూ.8 లక్షలకే పరిమితం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. అధికారులతో సమానంగా విశ్రాంత ఉద్యోగులకు కూడా రూ.25 లక్షల వరకు వైద్య సదుపాయాలు కల్పించేలా బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. 2017 జనవరి నుంచి పెరిగిన గ్రాట్యుటీని అధికారులకు రూ.20 లక్షలుగా చెల్లిస్తున్న యాజమాన్యం, విశ్రాంత ఉద్యోగులకు మాత్రం 2018 మార్చి నుంచి అమలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులతో సమానంగా ఉద్యోగులకు కూడా 2017 జనవరి నుంచే రూ.20 లక్షల గ్రాట్యుటీ వర్తింపజేసేలా కృషి చేయాలని కోరారు. 2011లో కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులందరినీ తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించేలా బీఆర్ఎస్ నాయకత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, 30 నుంచి 35 ఏళ్లపాటు సింగరేణి సంస్థలో శ్రమించి, సంస్థకు వేల కోట్ల రూపాయల లాభాలు రావడంలో కీలక పాత్ర పోషించిన విశ్రాంత ఉద్యోగుల్లో సొంత ఇల్లు లేని వారికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, ఇల్లు నిర్మించుకునేందుకు వడ్డీ లేని రూ.25 లక్షల రుణం అందించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సింగరేణి ఏరియాల్లో ఖాళీగా ఉన్న క్వార్టర్లను విశ్రాంత ఉద్యోగులకు కేటాయించాలని, కనీస పెన్షన్‌ను రూ.15 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు, వైద్య సదుపాయాల విస్తరణ, గ్రాట్యుటీ బకాయిల అమలు, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, ఇంటి స్థలాలు, వడ్డీ లేని రుణాలు, ఖాళీ క్వార్టర్ల కేటాయింపు తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు గజెల్లి వెంకటయ్య తెలిపారు. గోదావరిఖనిలో జరగనున్న సింగరేణి కార్మిక గర్జన సభలో ఈ సమస్యలపై బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్యతో పాటు పోతురాజుల చంద్రయ్య, చల్లా రాజిరెడ్డి, నల్లటీగల ఓదెలు, ఇందూరి రామన్న, ఎల్. శంకర్ రావు, శేషాంగేశ్వర్ రావు, పోశయ్య, మచ్చ రాజేశ్వర్, ముత్తె రామన్న, కె. శివకుమార్, సుతారి భూమన్న, ఎం. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు జై సింగరేణి, జై తెలంగాణ, జోహార్ సింగరేణి అమరవీరులు అంటూ నినాదాలు చేస్తూ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలని పిలుపునిచ్చారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని , పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-



సర్వే దోహదపడిందని తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్య పథకంపై అవగాహన..

**16 ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు**



**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్, రాథోడ్ జిల్లా ఎన్జీవోల జేఏసీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కన్వీనర్ పొన్న మల్లయ్య, వైద్య ఆరోగ్యశాఖ కన్వీనర్ నామ్‌దేవ్‌కు ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కు సంబంధించిన వివరాలను తెలియజేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు. జిల్లాలో ప్రస్తుతం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా 16 ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ పథకం కింద సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీతో పాటు దంత వైద్య సేవలు కూడా పొందవచ్చన్నారు. ప్రస్తుతం వసుధ, మేడి లైఫ్, నారాయణ, టచ్, ఆద్య, వైష్ణవి డెంటల్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మిగిలిన ఆస్పత్రులకు సంబంధించిన పూర్తి వివరాలను మరో రెండు మూడు రోజుల్లో తెలియజేస్తామని తెలిపారు. ఉద్యోగులకు పథకం ద్వారా అందుబాటులో ఉన్న వైద్య సేవలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్లు డాక్టర్ రాధిక, సత్యనారాయణ, రాకేష్‌తో పాటు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలి ఎంపిడిఓ ప్రవీణ్...



**బెజ్జూర్ 13అక్టోబర్ (ప్రజాజ్యోతి):**మర్తిడి గ్రామ అడవి లో అడవి సంరక్షణ పని అనగా కందిత కంధకాల పనిని పర్యవేక్షించనైనది. మంగళవారం 88 మంది కూలీల పాల్గొన్నారు. ఎలినినో దుష్పా నీటి సంరక్షణ పనులు అనగా ఇంటికి ఇంకుడు గుంత, రైతుకు పంట కుంట, ఊరికి ఊటకుంట, బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణము చేసుకోవడం. వీబీజీరాంజి లో 375 పనులు చేసుకోవడానికి అవకాశం ఉంది. కాబట్టి రైతులు మరియు కూలీలు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరినారు. ఎఫ్ఎ దాసు తో పాటు. మానేపెల్లి సర్పంచుమల్లేష్.ఎపిఓ మురళి టిఎ విజయ్ మరియు సుమలత పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఓట్ల చోరీ వ్యతిరేక పోరాటంపై సీఎంకు ఆత్రం సుగుణక్క నివేదిక

**ఢిల్లీలో రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్‌తో భేటీ**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనలు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల వివరాలను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, మంచిర్యాల డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్‌నాయక్ తదితరులతో కలిసి ఈ భేటీలో పాల్గొన్నారు. ఢిల్లీలో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సుగుణక్క, ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సీఎం, టీపీసీసీ అధ్యక్షుడికి వివరించారు.అదేవిధంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు, పార్టీ శ్రేణుల భాగస్వామ్యం, ప్రజల స్పందన తదితర అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు.

## పోలీస్ వాహనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజా జ్యోతి):** పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. కమిషనరేట్ కార్యాలయంలో వాహనాలను స్వయంగా తనిఖీ చేసి,వాటి కండిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా,అత్యవసర సమయాల్లో వెంటనే వినియోగించుకునే విధంగా సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు అందించే పోలీస్ సేవలకు ఎలాంటి అంతరాయం కలగకూడదని స్పష్టం చేశారు. ప్రతి వాహనంపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి, వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండిషన్‌లో ఉంచాలని సూచించారు. వాహనాల సర్వీసింగ్,టైర్లు, బ్రేకులు లైట్లు, ఇంజిన్ తదితర ముఖ్యమైన అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. పోలీస్ వాహనాలను అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో మంచి కండిషన్‌లో ఉంచిన డ్రైవర్లను గుర్తించి, వారికి రివార్డులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో పోలీస్ వాహనాల నిర్వహణ కీలకమని, అధికారులు మరియు సిబ్బంది దీనిని బాధ్యతగా తీసుకుని విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.

## గోయిగాంలో రైతులకు ఎఫ్‌పీఓ కార్డుల పంపిణీ

**రైతుల అభివృద్ధికి ఎఫ్‌పీఓలు దోహదం చేస్తాయి: పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్**



**తిర్యాణి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** రైతుల అభివృద్ధి, ఆర్థిక పురోగతే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓలు) పనిచేస్తున్నాయని పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ అన్నారు. తిర్యాణి మండలంలోని గోయిగాం గ్రామ పంచాయతీలో ఆయన ఆధ్వర్యంలో రైతులకు ఎఫ్‌పీఓ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా రైతులు సంఘటితంగా ఏర్పడి వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని సూచించారు. ఎఫ్‌పీఓల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలు అందుబాటులోకి రావడంతో పాటు, పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌కు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రైతులు ఎఫ్‌పీఓల్లో సభ్యులుగా చేరి ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతుల ఆదాయం పెంపొందించడంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఎఫ్‌పీఓలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక అభివృద్ధి కోసం సంఘం కృషి చేస్తుందని తెలిపారు.

## లుంబిని దీక్షా భూమికి మహర్దశ!

**రూ.12 లక్షలతో షెడ్, హైమాస్ట్ లైట్ ఏర్పాటు**

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణంలోని లుంబిని దీక్షా భూమిలో మౌలిక సదుపాయాల కల్పనకు అడుగులు పడ్డాయి. ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. బుద్ధ వందన కార్యక్రమం నిర్వహించిన అనంతరం షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ పనుల్లో భాగంగా రూ.10 లక్షలతో షెడ్ నిర్మించనుండగా, రూ.2 లక్షలతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయనున్నారు. షెడ్ నిర్మాణం పూర్తయితే బుద్ధ వందన కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు, సామాజిక సమావేశాలకు అనుకూలంగా ఉంటుంది. హైమాస్ట్ లైట్ ఏర్పాటుతో రాత్రివేళల్లో ప్రాంగణంలో వెలుతురు సౌకర్యం మెరుగుపడనుంది.బౌద్ధ ధమ్మం, సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచే లుంబిని దీక్షా భూమిలో సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ మహమ్మద్, కౌన్సిలర్లు, సమాజ పెద్దలు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు, లుంబిని దీక్షా భూమి సభ్యులు, ధమ్మ బాంధవులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలి

**ఈ నెలాఖరులోగా నిర్ణయం తీసుకోకుంటే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేత దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ ల తాజా హెచ్చరిక**




**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):**సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని ,ఈ నెలాఖరులోగా నిర్ణయం తీసుకోకుంటే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేత దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ లు స్పష్టం చేశారు . సింగరేణి కాలరీస్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'చలో హైదరాబాద్' కార్యక్రమం విజయవంతమైంది. సింగరేణి పరిధిలోని 12 డివిజన్ల నుంచి సుమారు 1,450 మంది కార్మికులు, యూనియన్ నాయకులు హైదరాబాద్‌కు తరలివచ్చి విద్యుత్ సౌధ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఏఐటీయూసీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యూసఫ్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ, సింగరేణికి రావాల్సిన బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు సుమారు రూ.26 వేల కోట్లుగా ఉండగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవి సుమారు రూ.59 వేల కోట్లకు చేరాయని నాయకులు పేర్కొన్నారు. గతంలో బకాయిలపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పరిష్కరించడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్నా సింగరేణి ఆర్థిక సమస్యలు, కార్మికుల ఇబ్బందులు కొనసాగుతుండటం ఆందోళనకరమని అన్నారు. సింగరేణికి రావాల్సిన బకాయిలను చెల్లించడం ప్రభుత్వ దయాదాక్షిణ్యం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోవడం సంస్థ ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపడమే కాకుండా, సంస్థ కార్యకలాపాలకు అవసరమైన ఆర్థిక వనరులపై ఒత్తిడి పెంచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీని ప్రభావం కార్మికులకు అందాల్సిన ప్రయోజనాల చెల్లింపులపై కూడా పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిల చెల్లింపునకు స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విద్యుత్ సౌధ ముట్టడి రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక అని నాయకులు పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా సింగరేణికి రావాల్సిన బకాయిల చెల్లింపుపై సానుకూల నిర్ణయం తీసుకోకుంటే తదుపరి కార్యాచరణను ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేత దిశగా పోరాటాన్ని తీసుకెళ్తామని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ఎంత అవసరమో, బొగ్గును ఉత్పత్తి చేసే సింగరేణి సంస్థ ఆర్థిక స్థిరత్వం కూడా అంతే ముఖ్యమని అన్నారు. సింగరేణి సంస్థ ఆర్థికంగా బలంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. సింగరేణి పరిధిలోని 12 డివిజన్ల నుంచి సుమారు 1,450 మంది కార్మికులు, నాయకులు తరలివచ్చి ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం యూనియన్‌పై కార్మికులకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. కార్మికుల న్యాయమైన హక్కులను సాధించడంతో పాటు సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడేందుకు ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, సెంట్రల్ సెక్రటరీ వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శులు బాజీ సైదా, మోట పలుకుల రమేష్, ఎమ్మార్సీ రెడ్డి, రాంగోపాల్, శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, సుధాకర్, నజీర్, రంగు శ్రీనివాస్, గంధం సాంబశివరావుతో పాటు అన్ని ఏరియాల కార్యవర్గ సభ్యులు, వివిధ కమిటీల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ముఖ్య గమనిక.. నవంబర్‌లో లైఫ్ సర్టిఫికెట్లు తప్పనిసరి!

**2027 ఏడాదికి వైద్య సేవలు కొనసాగాలంటే సమర్పించాల్సిందే..**

**సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో పదవీ విరమణ అనంతరం వైద్య సదుపాయాలు పొందుతున్న వేలాది మంది విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములు అప్రమత్తంగా ఉండాలి. సింగరేణి అందిస్తున్న కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ ఫర్ ఎగ్జిక్యూటివ్స్ (సీపీఆర్ఎంఎస్--ఈ) కింద వైద్య ప్రయోజనాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ 2026 నవంబర్ నెలలో తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లు (జీవిత ధ్రువీకరణ పత్రాలు) సమర్పించాల్సి ఉంది. 2027 సంవత్సరంలోనూ వైద్య సేవలు నిరంతరాయంగా పొందాలంటే లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించి వైద్య కార్డులను పునరుద్ధరించుకోవాలని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ కార్యాలయం ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెల్ జనరల్ మేనేజర్ (పర్సనల్) మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. ప్రతి ఏడాది నవంబర్‌లో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడం తప్పనిసరి కావడంతో విశ్రాంత ఉద్యోగులు ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా భార్యాభర్తలు ఇద్దరూ సీపీఆర్ఎంఎస్--ఈ పథకం కింద వైద్య ప్రయోజనాలు పొందుతున్నట్లయితే, విశ్రాంత ఉద్యోగితో పాటు ఆయన జీవిత భాగస్వామి కూడా విడివిడిగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి. దంపతుల సభ్యత్వం ఉన్న సందర్భంలో రెండు వేర్వేరు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు రూపొందించడం తప్పనిసరి అని యాజమాన్యం స్పష్టం చేసింది. లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలను అందుబాటులో ఉంచింది. ఆన్‌లైన్‌లో సమర్పించాలనుకునే వారు జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పొందవచ్చు. ఆధార్ ఫేస్ ఆర్‌డీ ఆండ్రాయిడ్ అప్లికేషన్ ద్వారా ఇంటి నుంచే ఈ ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంది. అలాగే సమీపంలోని పౌర సేవా కేంద్రం, బ్యాంకు శాఖ లేదా ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి బయోమెట్రిక్ ధ్రువీకరణ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చు. సమీపంలోని జీవన్ ప్రమాణ్ కేంద్రాల వివరాలను వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. ఆధార్ ఫేస్ ఆర్‌డీ అప్లికేషన్ ఇన్‌స్టాలేషన్, వినియోగ విధానం, అవసరమైన వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలి. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ విజయవంతంగా సమర్పించిన తర్వాత అది సింగరేణి యాజమాన్యానికి ఆటోమేటిక్‌గా చేరుతుంది. కాబట్టి డిజిటల్ విధానంలో సర్టిఫికెట్ సమర్పించిన వారు దాని భౌతిక ప్రతిని మళ్లీ పంపాల్సిన అవసరం లేదని యాజమాన్యం వివరించింది . ఆన్‌లైన్ విధానంలో సర్టిఫికెట్ సమర్పించలేని వారు సింగరేణి యాజమాన్యం సూచించిన సవరించిన నమూనాలో లైఫ్ సర్టిఫికెట్‌ను పూర్తిగా నింపి, సంబంధిత అధికారితో ధ్రువీకరించాలి. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని సీఎంఓ/సీపీఆర్ఎంఎస్--ఈ సెల్‌కు భౌతికంగా అందజేయవచ్చు. లేదంటే ధ్రువీకరించిన పత్రాన్ని స్కాన్ చేసి ఈ-మెయిల్ చిరునామాకు పంపించవచ్చు. లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ విధానానికి సంబంధించిన మార్గదర్శిని లింక్‌లో, సవరించిన సర్టిఫికెట్ నమూనా లింక్‌లో అందుబాటులో ఉన్నాయి. అలాగే జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లోని వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ప్రక్రియను వివరించే వీడియోను లింక్‌లో చూడవచ్చని, వేలాది మంది సింగరేణి విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు ఈ సర్క్యులర్ కీలకమైనదని, నవంబర్ నెలలోనే లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ ప్రక్రియను పూర్తి చేసి 2027 సంవత్సరానికి వైద్య సేవలు నిరంతరాయంగా పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యం తరపున ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెల్ జనరల్ మేనేజర్ (పర్సనల్) సూచించారు.


THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
EXECUTIVE ESTABLISHMENT CELL, CORPORATE OFFICE

# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయంలో సెప్టెంబర్ నెల నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, డివిజన్,జోన్ వారీగా పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. నిందితుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో కేసుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి పోలీస్ అధికారి స్టేషన్‌లో అందుబాటులో ఉంటూ నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, చట్టప్రకారం నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సమర్థవంతంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఎస్‌హెచ్‌ఓ తన సిబ్బంది పనితీరు, ప్రవర్తన,కదలికలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆదేశించారు.నేర సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నచిన్న విషయాలపై కూడా పోలీసులకు సమాచారం అందేలా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట కేసులు నమోదు చేసి, సంఘటనా స్థలాన్ని సందర్శించి, వీడియో రికార్డింగ్, సాక్షుల విచారణ, సాక్ష్యాధారాల సేకరణ ద్వారా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సరైన చట్టపరమైన కారణం లేకుండా ఎవరినీ పోలీస్ స్టేషన్‌కు పిలవరాదని స్పష్టం చేశారు.నైట్ పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి,అధికారులు, బ్లూ కోల్ట్స్,పెట్రోల్ కార్ సిబ్బంది అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఎన్‌డీపీఎస్,నకిలీ విత్తనాల కేసుల్లో నిందితులపై చట్టప్రకారం పీడీ యాక్ట్ అమలుకు చర్యలు చేపట్టాలని, నేరాల ద్వారా సంపాదించిన ఆస్తుల స్వాధీనానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి అక్రమ సరఫరా, రవాణా, వినియోగంతో పాటు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గుడుంబా తయారీ, అక్రమ ఇసుక రవాణా, పేకాట తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిఘా పెంచి, తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. చలికాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని,వాహన తనిఖీలు ముమ్మరం చేయడంతో పాటు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, పోక్సో,ఎస్సీ,ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.ప్రాపర్టీ నేరాలు,చైన్ స్నాచింగ్, దొంగతనాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, నిందితులను త్వరగా పట్టుకునేందుకు సీసీఎస్, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలు,బాలల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తును నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. డీజీపీ, సీసీపీ పిటిషన్లతో పాటు ఇతర పిటిషన్లను కూడా త్వరితగతిన విచారించాలని సూచించారు. ఫిర్యాదు వాస్తవమని తేలితే కేసు నమోదు చేయాలని,తప్పుడు ఫిర్యాదుల విషయంలో



ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**దుర్గామాత నవరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక ఆదేశాలు**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని స్పష్టం చేశారు.ప్రతి మండప నిర్వాహకుడి వివరాలను పూర్తిగా సేకరించాలని,ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, కీలక ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్,సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు,సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి,ఏఆర్ ఏసీపీ ప్రతాప్‌తో పాటు ఇతర సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు,ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# 15న జానకాపూర్‌లో కిసాన్ మేళా

**రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి**
**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, నూతన సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 15న జానకాపూర్‌లోని ప్రేమల గార్డెన్‌లో కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ఆత్మ చైర్మన్ కె.హరిత తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.కిసాన్ మేళాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అందిస్తున్న సేవలను రైతులకు వివరిస్తారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన సూచనలు అందించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తారు.జిల్లాలోని రైతులందరూ ఈ నెల 15న ఉదయం 10 గంటలకు జానకాపూర్‌లోని ప్రేమల గార్డెన్‌కు చేరుకుని కిసాన్ మేళాలో పాల్గొనాలని కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని, తమ సందేహాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకూ లాభాల వాటా బోనస్ కల్పించాలి...!

**రూ.1,754 కోట్ల లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా..**

**పదవీ విరమణ చేసిన ఉద్యోగులకూ న్యాయం చేయాలి**

**ఆళవందార్ వేణు మాధవ్, ప్రధాన కార్యదర్శి ,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి):**పదవీ విరమణ చేసిన ఉద్యోగులకూ లాభాల వాటా బోనస్ కల్పించాలని, న్యాయం చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంగళవారం కోరారు. సింగరేణి సంస్థ సాధించిన రూ.1,754 కోట్ల లాభాల్లో 34 శాతం వాటాగా రూ.596.36 కోట్లను కార్మికుల కు చెల్లించాలని నిర్ణయించడం హర్షణీయం అని, ఈ లాభాల వాటా బోనస్ కింద ఒక్కో శాశ్వత కార్మికునికి గరిష్ఠంగా రూ.1,54, 913 అందనుండటం కార్మికుల శ్రమకు గుర్తింపుగా నిలుస్తుంద న్నారు. సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటా కల్పించడం స్వాగతించదగిన నిర్ణయం అని, అయితే, సింగరేణి అభివృద్ధికి దశాబ్దాలపాటు సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా తగిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాల్సిన అవసరం ఉంది.సింగరేణి సంస్థ అభివృద్ధి వెనుక ప్రస్తుత కార్మికుల శ్రమతోపాటు గతంలో పనిచేసిన ఉద్యోగుల కృషి కూడా ఉంది. భూగర్భ గనుల్లో ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికితీసిన కార్మికులు, సాంకేతిక సిబ్బంది తమ జీవితాల్లో విలువైన సంవత్సరాలను సంస్థకే అంకితం చేశారు. వారి కృషి, అనుభవం, త్యాగాల పునాదులపైనే నేడు సంస్థ ఉత్పత్తి, ఆదాయం, అభివృద్ధిలో ముందుకు సాగుతోంది. అలాంటి ఉద్యోగులు పదవీ విరమణ చేసిన తర్వాత వారి సంక్షేమాన్ని విస్మరించడం సమంజసం కాదని అన్నారు ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయని, పెన్షన్‌పై ఆధారపడే రిటైర్డ్ ఉద్యోగులు, ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారు, కుటుంబ అవసరాలను తీర్చుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిరంతర వైద్య చికిత్సలు, మందుల ఖర్చులు వారి ఆర్థిక పరిస్థితిపై అదనపు భారాన్ని మోపుతున్నాయని, ఈ నేపథ్యంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రత్యేక ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం అత్యంత అవసరం అన్నారు. సింగరేణి సంస్థ రూ.1,754 కోట్ల లాభాలను ఆర్జించి, అందులో రూ.596.36 కోట్లను కార్మికుల లాభాల వాటా బోనస్‌గా కేటాయించడం సంస్థ ఆర్థిక సామర్థ్యాన్ని తెలియజేస్తోందని, ప్రస్తుత కార్మికులకు లాభాల్లో వాటా కల్పిస్తున్న తరుణంలో, సంస్థ అభివృద్ధికి గతంలో సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు వర్తించే బోనస్‌ను యథాతథంగా రిటైర్డ్ ఉద్యోగులకు వర్తింపజేయడం సాధ్యమా అనే అంశాన్ని ఆర్థిక, చట్టపరమైన కోణాల్లో పరిశీలించాలని తెలిపారు . అవసరమైతే ప్రత్యేక ఆర్థిక సహాయం లేదా ఇతర సంక్షేమ ప్రయోజనాల రూపంలో వారికి న్యాయం చేయాలని, తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రత్యేక ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం, వైద్య సదుపాయాలను మెరుగుపరచడం, పెన్షన్ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించడం వంటి చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్ధాప్యంలో ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .సింగరేణి కార్మికుల సంక్షేమం అంటే ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకే ప్రయోజనాలు కల్పించడం కాదని, సంస్థ అభివృద్ధికి పునాదులు వేసిన రిటైర్డ్ ఉద్యోగులకూ ఆర్థిక భరోసా కల్పించడం. వారి సేవలను గుర్తించి గౌరవప్రదమైన జీవనానికి తోడ్పడటం సంస్థకు, ప్రభుత్వానికి ఉన్న సామాజిక



బాధ్యత కావున, తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం రూ.1,754 కోట్ల లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటాగా రూ.596.36 కోట్లను కేటాయించిన నేపథ్యంలో, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా తగిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించేలా సానుకూల నిర్ణయం తీసుకోవాలి. సింగరేణి అభివృద్ధికి సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేసినప్పుడే సమగ్ర కార్మిక సంక్షేమం సాధ్యమవుతుందని వివరించారు .

# క్రీడలతో ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

**క్రీడాకారులను ప్రోత్సహించడమే సింగరేణి లక్ష్యం**

**శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం ఏ.వి.రెడ్డి**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు కంపెనీ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ ఏ.వి.రెడ్డి తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా వేదికగా నిర్వహిస్తున్న ఈ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయ న్నారు. క్రీడల అభివృద్ధికి సింగరేణి సంస్థ ఖర్చుకు వెనుకాడకుండా పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. కంపెనీ స్థాయి పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం లభిస్తుందని, ఇక్కడ ప్రతిభ చాటిన క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి పోటీల్లోనూ విజయం సాధించి సింగరేణి సంస్థకు



మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ప్రగతి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్‌లో పురుషులు, మహిళల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు, నస్పూర్‌లోని మనోరంజన్ సముదాయ్‌లో పురుషులు, మహిళల టేబుల్ టెన్నిస్ పోటీలు, సీసీసీలోని ఎస్సీఈఓ క్లబ్‌లో వెటరన్ పురుషులు, మహిళల బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం



(పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, గుర్తింపు సంఘం ప్రతినిధి మురళి చౌదరి, సింగరేణి స్పోర్ట్స్ మేనేజర్ సునీల్, డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ శ్రీరాంపూర్ ఏరియా గౌరవ కార్యదర్శి పాల్ సృజన్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సురేష్‌తో పాటు క్రీడాకారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి రూ.7.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ

**మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా**




**చెన్నూరు నియోజకవర్గం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన రిజ్వాన్ ఇటీవల ప్రమాదానికి గురై తలకు గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.7.50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) పత్రాన్ని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సహాయం అందించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి రిజ్వాన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి )** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 189 మంది వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాలలో చేరడం వల్ల చేకూరే ఆర్థిక, సామాజిక ప్రయోజనాలపై ఈ సందర్భంగా వారికి సమగ్రమైన అవగాహన కల్పించారు. వయోవృద్ధులలో పొదుపు అలవాటును పెంపొందించడం, ఆర్థిక స్వావలంబన సాధించడం, సంఘాల ద్వారా పరస్పర సహకార ప్రాముఖ్యతను వివరించారు. వారి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లభించే రకరకాల ప్రయోజనాలను ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియజేశారు. వయోవృద్ధులతో బతుకమ్మలను స్వయంగా తయారు చేయించి, వారితో బతుకమ్మ ఆటపాటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగం 19.25 శాతం పెరుగుదల

**నిరంతర సరఫరాకు టీజీఎన్‌పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 ప్రజాజ్యోతి** ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలతో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని టీజీఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో 9.44 మిలియన్ యూనిట్లుగా ఉన్న వినియోగం ఈ ఏడాది 11.26 మిలియన్ యూనిట్లకు చేరిందని, గరిష్ఠ డిమాండ్ 25.86 శాతం పెరిగిందని పేర్కొన్నారు. వ్యవసాయ మోటార్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడంతో ట్రాన్స్‌ఫార్మర్లపై భారం అధికమైందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించేందుకు 24 గంటల కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, మార్పిడి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. 2023 డిసెంబర్ నుంచి 354 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 56 కిలోమీటర్ల 33 కేవీ లైన్లు, 88 కిలోమీటర్ల ఎల్‌టీ లైన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని తొమ్మిది సబ్‌స్టేషన్లు, ఎనిమిది పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 222 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ముందస్తు చర్యలతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తామని పేర్కొన్నారు.

## మందమర్రిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం.

**దసరా పండుగ నేపథ్యంలో ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ కార్యక్రమం.**



**మందమర్రి, అక్టోబర్ 13(ప్రజాజ్యోతి ):** దసరా పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత భగవద్గీత, ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళ వారం మందమర్రి మండలంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీతతో పాటు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రజలకు పరిచయం చేస్తూ వాటిలోని విషయాలను వివరించారు. దసరా పండుగకు ఆధ్యాత్మిక కోణంలో ఉన్న అర్థాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. దసరా అంటే పది ఇంద్రియాలను యోగ మార్గంలో జయించడమనే అర్థాన్ని తమ గురువు గ్రంథాల్లో వివరించారని పేర్కొన్నారు. ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలపై నియంత్రణ సాధించడమే దసరా పండుగ అంతరార్థమని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. లక్సెట్టిపేట, కొడిమ్యాల, హైదరాబాద్, భువనగిరి, మహబూబాబాద్, కరీంనగర్, హుజూరాబాద్ కమిటీల సభ్యులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 60 మంది సభ్యులతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో లక్సెట్టిపేట, కొడిమ్యాల కమిటీల అధ్యక్షులు ఆర్. రాజు, రాకేష్‌తో పాటు నాగిరెడ్డి, రవి, వేణు, సత్యం, సందీప్, ప్రసాద్, సతీష్, నరేందర్, ఉమమ్మ, సునీత, నాగమణి, రవళి, రష్మిత, అనుతేజ్, ఆదిత్య, రూపక్, శివాష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుడికి మొక్కులు..



**బెజ్జూర్ 13అక్టోబర్ (ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో వర్షాలు లేక రైతులు ఆవేదన చెందుతున్నారు.పంటలు ఎండిపోతున్నాయి. వర్షాలు కురవాలన్న నమ్మకంతో మహిళలు గ్రామ దేవత పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.పలు కాలనీలోని మహిళలు బిందెలతో ఆలయానికి తీసుకొచ్చి అభిషేకం చేశారు. ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం మని నమ్మకమని,ఇలా చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు... ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు......

## హత్యకు గురైన దళిత యువకుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**--బాధిత కుటుంబానికి ఎమ్మార్పీఎస్ నేతల పరామర్శ**

**--పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్**



**నేరడిగొండ అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):** హత్యకు గురైన దళిత యువకుడి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం నేరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామానికి చెందిన బాధితులను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడల స్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ నేతృత్వంలో నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ.. బుగ్గారం గ్రామానికి చెందిన దళిత మాదిగ యువకుడు నాతరి సతీష్ (25)ను గత జూన్ 17న కుల వివక్షతో కొందరు వ్యక్తులు నమ్మించి తీసుకెళ్లి అత్యంత కిరాతకంగా హత్య చేసి, బోథ్ కరత్ వాడ ప్రాజెక్టులో పడేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినప్పటికీ, ఘటన జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా బాధిత కుటుంబానికి చట్టపరమైన సహాయం అందకపోవడం బాధాకరమన్నారు. గతంలోనే భర్తను కోల్పోయిన తల్లికి, చేతికందిన కొడుకు దారుణ హత్యకు గురికావడంతో తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి బాధిత కుటుంబానికి చట్టపరంగా రావాల్సిన నష్టపరిహారం, పునరావాసం, విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే ఈ విషయంలో జాప్యం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గజ్జల శంకర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంటా సుభాష్,కారెం రవి మాదిగ, సంతోష్ మాదిగ, రోద్ద గంగన్న, అశోక్, సారంగ రవి తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో ఇక ఇబ్బందులు ఉండవు

**-- బోథ్ ఎక్స్‌రోడ్డుకు హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే**

**నేరడిగొండ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** మండలం లోని బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద రాత్రి వేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, అక్కడ నూతనంగా ఏర్పాటు చేయనున్న హైమాస్ట్ లైట్ స్థలాన్ని బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ రోడ్డు వద్ద రాత్రి సమయంలో వెలుతురు లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెండు రోజుల్లో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తామని,ప్రజల సౌకర్యం, రాత్రి వేళల్లో రాకపోకలు సులభతరం కావడం, ప్రమాదాల ముప్పు తగ్గించడం లక్ష్యంగా హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రజలకు



అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ ఆదేశాలు






**ఆసిఫాబాద్, అక్టోబరు 13 (ప్రజా జ్యోతి** హైదరాబాద్ నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో యువజన, అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల్లోని పర్యాటక, చారిత్రక ప్రదేశాలు, జలపాతాలు, స్మారక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) రూపొందించి సమర్పించాలని సూచించారు. ఈ నెల 18 వరకు నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ సంబరాలను తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, ముగింపు వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు. ఆసిఫాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక, చారిత్రక, స్మారక ప్రదేశాలు, జలపాతాలు, ఇతర పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేస్తూ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ కే. రమేష్

**బెజ్జూర్ 13 అక్టోబర్ (ప్రజా జ్యోతి):**మండలంలోని నాగులవాయి గ్రామంలో మంగళవారం ఎస్ఐ కే. రమేష్ మాట్లాడుతూ ఇటీవల రేచిని గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నికూరి అనంతరావు మరియు ఆయన చిన్నాన్న నికూరి రాజయ్య సలుగుపల్లి శివారులో రోడ్డు మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా నెమ్మదిగా, అప్రమత్తంగా నడపాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మోటార్ సైకిల్‌పై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని తెలిపారు. రోడ్డు మలుపుల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా




కాపాడుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

## రోల్‌మామడ దేవులాతండాలో ఉచిత టీబీ నిర్ధారణ శిబిరం



**నేరడిగొండ, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):**క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందించాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రోల్‌మామడ గ్రామ పరిధిలోని దేవులాతండాలో ఉచిత టీబీ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు డిజిటల్ ఎక్స్‌రే, ఎన్ఏఏటీ పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి నిర్ధారణకు అవసరమైన వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎక్స్‌రే బృందం సిబ్బందితో పాటు సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ సుధ, ఏఎన్ఎం అమ్మీబాయి, ఆశా కార్యకర్తలు గీత, రజిని పాల్గొని వైద్య సేవలందించారు. క్షయ వ్యాధి లక్షణాలు, ముందస్తు నిర్ధారణ, చికిత్స ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. సకాలంలో వ్యాధిని గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తిస్థాయి చికిత్స పొందితే క్షయ వ్యాధిని నయం చేయవచ్చని తెలిపారు.

## భూముల రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**రీ సర్వే ప్రక్రియలో రైతుల సహకారం అవసరం**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి )** భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.మంగళవారం తానూరులో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సర్వే పురోగతి, చేపడుతున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే బృందంలోని సిబ్బంది అందరూ విధిగా పాల్గొని, నిర్దేశించిన గడువులోగా రీ సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. సర్వే సమయంలో సంబంధిత భూముల రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరంజీవాడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**కేరమేరి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** కేరమేరి మండలం లోని కరంజీవాడ గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ బల్వంత్ నాయక్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ బల్వంత్ నాయక్ మాట్లాడుతూ పేదల సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవం, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందుతాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ఈ విధానం



దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ సేల్స్‌మన్ బానోత్ సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాని కి పార్టీ బలోపేతానికి కృషి సల్పాలి

## ఉమ్మడి జిల్లా నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

**ఖానాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్లను దేశ రాజధాని ఢిల్లీలోఉమ్మడి జిల్లా నాయకులు సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలని అలాగే కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పటిష్టానికి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సంక్షేమ పథకాలు ఒకవైపు పార్టీ ఒకవైపు రెండు కళ్ల లాంటివని ఈ రెండింటిని సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ల సూచించినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ ఢిల్లీ నుండి మంగళవారం ఫోన్ ద్వారా "ప్రజా జ్యోతి" కి తెలిపారు సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా రద్దుచేసిన 13 కోట్ల ఓటర్లను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నమన్నారు ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తో పాటు ఎమ్మెల్సీ దండె విటల్ ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మంచిర్యాల



జిల్లా డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగు తున్న రాజకీయ పరిస్థితులపై క్లుప్తంగా సీఎం ఆరా తీసిన సందర్భం గా సమిష్టిగా చర్చించామన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం నియోజకవర్గాల అభివృద్ధి తదితర అం శాలపై సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్లు దశ దిశ నిర్దేశించారని, అదేవిధంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక సమస్యలపై కూడా చర్చించినట్లు ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్" ప్రజా జ్యోతి"తో ఫోన్లో తో అన్నారు

# దిలావర్‌పూర్ గోదావరి ప్రాంతంలో పుష్కర ఘాట్ నిర్మించాలి

## ఎమ్మెల్యే భోజ్జు పటేల్ కు వినతి

**ఖానాపూర్, అక్టోబరు 13 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం దిలావర్‌పూర్ గ్రామ సమీపంలోని ఉత్తర వాహిని గోదావరి తీరంలో పుష్కర ఘాట్ నిర్మాణం చేపట్టాలని గ్రామ సర్పంచి చింతల మల్లేష్ గ్రామస్తులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్లు చొరవ తీసుకోవాలని కోరారు. ఘాట్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించి, నిధుల మంజూరుకు కృషి చేయాలనిఅన్నారు దిలావర్‌పూర్‌లో పురాతన శివాలయం, బద్ది పోచమ్మ ఆలయాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేక స్థానం ఉందని ఈ మేరకు పలు మండలాల నుంచి ఆదివాసీలతో పాటు ఇతర ప్రాంతాల భక్తులు మొక్కుబడులు తీసుకుంటారని సర్పంచ్ చింతల మల్లేష్ తెలిపారు.గోదావరి పుష్కరాల సమయంలోనే కాకుండా సాధారణ రోజుల్లోనూ పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు తగిన సౌకర్యాలు లేక అనేకఇబ్బందులు ఎదురవుతున్నా యని తెలిపారు.గతంలో ఈ ప్రాంతంలో ఘాట్ నిర్మాణానికి సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారన్నారు



ఉత్తర వాహిని గోదావరి తీరంలో పుష్కర ఘాట్ నిర్మిస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక బొజ్జు పటేల్ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి, నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చింతల మల్లేష్ ఉపసర్పంచ్ ఒరగంటి రాజేశ్వర్, ఒరగంటి నర్సయ్య, గుగ్గిళ్ల సంతోష్ గౌడ్, ఒరగంటి సాయన్న, కామాజీ కిషన్, పర్ధం రాకేష్, మినుగు పోశెట్టి,దిలావార్ పూర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# గుడుంబా, మట్కా, కోడిపందాలకు సంబంధించిన 17 మందిని బైండోవర్

**బెజ్జూర్ 13అక్టోబర్ (ప్రజా జ్యోతి):**మండల పరిధిలో గుడుంబా,. మట్కా, కోడిపందాలకు సంబంధించిన కార్యకలాపాలకు పాల్పడిన మొత్తం 17 మంది వ్యక్తులను ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ మరియు తహసీల్దార్. ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఇకపై సదరు వ్యక్తులు గుడుంబా, మట్కా, కోడిపందాలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా, ప్రజాశాంతికి భంగం కలిగించకుండా ఉండాలని బైండోవర్ చర్యలు చేపట్టడం జరిగిందని బెజ్జూర్ ఎస్ఐ రమేష్ తెలిపారు.మండల పరిధిలో ఎవరైనా గుడుంబా తయారీ, విక్రయాలు. మట్కా, కోడిపందాలు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, మండల పరిధిలో ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# జనగణనలో ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉండాలి

## రెండో విడతను సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ హరిత






**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** జనగణన రెండో విడత నిర్వహణలో అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. జనగణన ప్రక్రియలోని ప్రతి అంశంపై క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని సూచించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా, డివిజన్ స్థాయి చార్జ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గురవయ్య తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మొదటి విడతలో ఇంటి గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో రెండో విడత జనగణనను కూడా సమన్వయంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఉషన్న, జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకటేశ్వర్, చార్జ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ కుస్తీ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన రెబ్బెనపల్లి విద్యార్థి

**దండేపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** నారాయణపేట జిల్లా కానుకుర్తి గ్రామంలో అక్టోబర్ 11 నుండి 13 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ (రా+ఖీ) అండర్-14 కుస్తీ పోటీలలో దండేపల్లి మండలం రెబ్బెనపల్లి ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న జె. రామ్ చరణ్ అద్భుత ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ (రజత పతకం) సాధించినట్లు పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు గాజుల శ్రీనివాస్ తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై, అత్యుత్తమ ప్రదర్శనతో పతకం సాధించడం పట్ల విద్యార్థిపై సర్వత్రా అభినందనల వర్షం కురుస్తోంది.

**అభినందించిన ప్రముఖులు:**

విజయవంతంగా పతకం సాధించిన విద్యార్థి రామ్ చరణ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మంత్రి రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. అలాగే రెబ్బెనపల్లి గ్రామ సర్పంచ్ కందుల కళ్యాణి అశోక్, ఉప సర్పంచ్ వినోద్, ఎల్లారం గ్రామ సర్పంచ్ గుడిసెల రాజేష్, మంచిర్యాల జిల్లా



ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి ఎం.డి. యాకూబ్ విద్యార్థిని అభినందించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నాయకులు కె. రామ్మోహన్ రావు, సిరంగి గోపాల్, బండి రవి, సుర సుదర్శన్, సాంబమూర్తి, విట్టల్, కె. జ్యోతి, ఎ. వరలక్ష్మి, చాంద్ పాషా తదితరులు పాల్గొని రామ్ చరణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు

## పేద విద్యార్థికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు



**బోథ్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని స్థానిక బాలుర ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి లో ఉత్తమ ఫలితాలను పొందిన పలువురు విద్యార్థులైన ఎం శివాని, అక్షర, శ్రీరామ్ హర్షిత్, రేష్మ, ఆఫ్రిన్, ఏ శివకుమార్, ఆర్ కృష్ణలకు ఆర్థిక పారితోషకాలను అందించినట్లుగా పేర్కొన్నారు. ఇదే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాలలో ఎం బి బి ఎస్ సీటును సాధించిన నిరుపేద విద్యార్థి ఇర్నల సాయిచరణ్ కి 10 వేల ఆర్థిక సహాయాన్ని సైతం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ ఎస్ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అనిల్ అన్న యువ సైన్యం చీరల పంపిణీ

**తిర్యాణి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** తిర్యాణి మండలం నాయకపుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెరికపల్లి గ్రామంలో అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. యువ సైన్యం వ్యవస్థాపకుడు జువ్వాజీ అనిల్ గౌడ్ మహిళలకు చీరలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఆనందంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం, నిరుపేదలకు అండగా నిలవడం, యువతను ప్రోత్సహించడం తమ యువ సైన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని, క్రీడాకారులకు క్రీడా సామగ్రితో పాటు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించామని గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల సుమలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ పవన్ నంద, వార్డు సభ్యులు గుండం కిష్టయ్య, ముతే విజయలక్ష్మి, కాటనేని విమల, పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, పున్నం కుమార్,




చుంచు భీమయ్య, చుంచు చంద్రమౌళి, అంకతి శ్రవణ్, కనగంటి విజయ్, అంకతి వెంకటేశం, బుద్దె చిన్నయ్య, వనపర్తి అరుణ్, తాళ్ల తిరుపతి, కనగంటి రాజలింగు, పెట్టం రాజలింగు, చుంచు నందయ్య, చుంచు శ్రీహరి, ఏలిగతి వెంకటేష్, గోవిందుల మల్లేష్, గోవిందుల బాబు, దురశెట్టి సతీష్, చుంచు తిరుపతి, చుంచు లింగమూర్తి, కిన్నెరా కార్తీక్, కోర్వి రాహుల్, బియ్యల శేషి కుమార్, కోటయ్య, కార్కూరి బాపు, తాళ్ల సాయి రామ్‌తో పాటు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

**అధికారులకు కలెక్టర్ కె.హరిత ఆదేశం**

**26.44 లక్షల క్వింటాళ్ల దిగుబడి అంచనా**



**ఆసిఫాబాద్, అక్టోబరు 13 ప్రజా జ్యోతి** పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, జిన్నింగ్ మిల్లుల్లో భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. 2026-27 సీజన్ పత్తి కొనుగోళ్లపై మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సీసీఐ ప్రతినిధులతో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 3.77 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, 26.44 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలు పత్తికి రూ.8,667 మద్దతు ధర ప్రకటించిందన్నారు. జిన్నింగ్ మిల్లుల్లో నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చూడాలని, అగ్నిమాపక శాఖ అధికారులు మిల్లులను తనిఖీ చేసి భద్రతా చర్యలను పరిశీలించాలని సూచించారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు తూకం యంత్రాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులు 'కిసాన్ కపాస్' యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావు, మార్కెటింగ్ ఏడీ అశ్వక్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, విద్యుత్తు శాఖ ఎస్ఈ ఉత్తమ్ జాడే, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపునకు జలసిరి పనులు చేపట్టాలి

**కూలీలకు రోజుకు రూ.300 వచ్చేలా పని చేయాలి: జెడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ**

**కెరమేరి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** భూగర్భ జలాలను పెంపొందించేందుకు జలసిరి పనులను విస్తృతంగా చేపట్టాలని జెడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ సూచించారు. మంగళవారం కొఠారి గ్రామ పంచాయతీ పరిధిలోని కొఠారి గ్రామంలో వీబీ జీ రామ్ జీ పథకం కింద చేపట్టిన పొలముకుంట పనులను ఆయన పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, వాటిని అధిగమించేందుకు జలసిరి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూలీలకు సూచించారు. కూలీలు రోజుకు రూ.300 కూలి పొందేలా తగిన పని చేయాలని కోరారు. పని



ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ, టీఏ, ఎఫ్ఏ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పాల్గొన్నారు.

# వాయిపేట ఆదివాసీ గిరిజనుల పై పోలీసుల పంజా

విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన 20 మంది నిందితుల అరెస్ట్ గంజాయి కేసు దర్యాప్తుకు వెళ్లిన పోలీసులపై రాళ్లు, కర్రలతో దాడి

ఐదుగురు పోలీసులకు గాయాలు ప్రభుత్వ పోలీసు వాహనం ధ్వంసం సోమవారం ఏడుగురు, మంగళవారం మరో 13 మంది అరెస్ట్

పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు పాల్పడినా కఠిన చర్యలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి)** మారుమూల వాయి పేట ఆదివాసీ గిరిజనుల పై పోలీ సులు ఎట్టకేలకు పంజా విసిరారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసి, వారిని నిర్బంధించి, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో మొత్తం 20 మంది నిందితు లను అరెస్ట్ చేశారు. సోమ వారం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మంగ ళవారం మరో 13 మంది నిందితులను అరెస్ట్ చేసిన ట్లు మంగళవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సిరికొం డ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారుపేట గ్రామంలో అక్టో బర్ 10వ తేదీ ఉదయం గంజాయి కేసు దర్యాప్తులో భాగంగా వెళ్లిన పోలీసు సిబ్బందిపై ఈ దాడి జరి గింది. సిరికొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 90/2 026, ఎన్ డి పి ఎస్ చట్టం కింద ఉన్న గంజాయి కేసు దర్యాప్తు నిమిత్తం ఇచ్చోడ సీఐ సీహెచ్. రమేష్, కానిస్టే బుల్ బత్తుల శివ ప్రసాద్‌తో పాటు మరో ముగ్గురు పోలీసు సిబ్బంది ప్రభుత్వ పోలీ సు వాహనంలో బంగారుపేట గ్రామానికి వెళ్లారు. గంజాయి కేసు లో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో, కొందరు వ్యక్తులు గుంపుగా ఏర్పడి పోలీసులపై దాడికి పాల్పడి నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు వాహనంపై రాళ్లు రువ్వడం తో పాటు, పోలీసు సిబ్బందిపై కర్రలతో దాడి చేసి గాయపరిచినట్లు, వారిని బలవంతంగా సర్పం చ్ ఇంటికి తీసుకెళ్లి నిర్బంధించినట్లు తెలిపారు. అంతే కాకుండా పోలీసులను చంపుతామని బెదిరించడం ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఫోన్‌ను ధ్వంసం చేయడంతో పాటు మరో సెల్‌ఫోన్, క్రైమ్ నంబర్ 79/2026కు సంబంధించిన సీడీ ఫైల్‌ను అపహరించినట్లు తెలిపారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్ ఎడమ చేతికి ఎముక విరగగా, ఇచ్చోడ సీఐ సీహెచ్. రమే ష్ భుజం, వీపు భాగాల్లోగా యాలయ్యాయి. ఏఎస్ఐ రాథోడ్ బలిరామ్ ఎడమ చే యి, తొడ, భుజానికి గాయా లయ్యాయి. ఏఆర్ హెడ్ కా నిస్టేబుల్ భీంరావుకు కుడి చేయి, నడుము భాగాల్లో గాయాలు కాగా, ఏఆర్ కాని స్టేబుల్ గంగారాంకు తలపై రక్తస్రావ గాయమైంది. ఈ ఘటనపై కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్ ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 92/2026 కింద బి ఎన్ ఎస్ సెక్షన్లు 109, 303(2), 137, 121, 140, 191 190, ప్రభుత్వ ఆస్తుల నష్టం నివారణ చట్టం (పిడిపిపి యాక్ట్ ) సెక్ష న్ 3 కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తును ఇచ్చోడ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించి, దర్యాప్తులో భా గంగా నిందితులను అరెస్ట్ చేశారు.

**నిందితుల అరెస్ట్ వివరాలు:**

ఎ1 నుంచి ఎ7 వరకు ఏడు గురు నిందితులను 12 న అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి (హైదరా బాద్ జైలు) రిమాండ్‌కు తరలించారు. ఎ8 నుంచి ఎ20 వరకు: 13 మంది నిందితు లను 13న అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. అరెస్ట్ అయిన వారిలో సిరికొండ మండలం వాయి పేట గ్రామానికి చెందిన స ర్పంచ్ చిక్రం రాము, గ్రామ పటేల్ పెందూర్ బాదు పటేల్ ఏ పెందూర్ బదిరావు, మాజీ ఎంపిటీసి సభ్యుడుపెందూర్ మారుతి చాకటి ఇంద్రకాంత్, సెడ్మాకే భీంరా వు, పెందూర్ అరుణ్ కుమా ర్, పెందోర్ శ్రీరామ్,పెందోర్ జ్యోతిరామ్,కినక భీంరావు, పెందూర్ మహేశ్వర్, పెం దూర్ రవి,పోయం తిరుప తి,ఆత్రం జల్పతిరావు,




పెం దూర్ మనోహర్, సిడాం నరే ష్,గడ్డం విజయ్ కుమార్, చేదం శ్రీనివాస్,పెందోర్ సో ము,పోయం గంగారాం లు ఉన్నారు.దాడిలో పాల్పడిన ఇతరుల పాత్ర పై దర్యాప్తు కొనసాగుతుందని, దాడిలో పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని తెలియజేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ మాట్లాడుతూ పోలీ సు సిబ్బంది చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న సమ యంలో వారిపై దాడి చేయడం, విధులకు ఆటంకం కలి గించడం, ప్రభుత్వ ఆస్తుల ను ధ్వంసం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణి స్తామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని పోలీసులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్ర తల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంత రం కృషి చేస్తోందని, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఉట్నూర్ ఏఎస్పి రు త్విక్ సాయి కొట్టే ఐపీఎస్ పాల్గొన్నారు.

# యువత ఔత్సాహికులకు షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు

ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనవచ్చు అక్టోబర్ 21 ఫ్లాగ్ డే సందర్భంగా పోటీల నిర్వహణ

పోటీలలో పాల్గొనేవారు నూతనంగా రూపొందించిన వీడియోలు, తీసిన ఫోటోలు ఉండాలి

ఈనెల 23వ తారీకులోపు జిల్లా పోలీసు కార్యాలయంలో తమ ఫోటోలను వీడియోలను అందజేయాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

మొదటి మూడు బహుమ తులను ప్రధానం చేసి, రాష్ట్రస్థాయికి ఎంపిక

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి)** జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు, యువతకు, ఔత్సా హిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు పోలీసు ఫ్లాగ్ డే అక్టోబర్ 21 (అమరవీ రుల దినోత్సవం) సందర్భంగా పోటీల నిర్వహణకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆహ్వానించారు. ఔత్సాహికులు ఎవరైనా పాల్గొ నే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మ కాలు ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీ సుల కీర్తి ప్రతిష్టలను పెం పొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, అదేవిధంగా పోలీసులు చేసినటువంటి సేవల ఫోటోలను అందించాలని సూచిం చారు. ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫోటోలను వీడియో లను అక్టోబర్ 23 వ తారీకులోగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో, ఎన్ఐబి, ఐటీ కోర్ కార్యాలయాలలో ఫోటోలు, పెన్ డ్రైవ్‌లో వేసిన షార్ట్ ఫిలింను అందించాలని తెలిపారు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసంసంఘ విద్రోహ శక్తులతో పోరాడి శ్రమించి తమ అసు వులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థిని, విద్యార్థులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాల్సింది గా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.



# తాళ్లపేటలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు



దండేపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి): దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామంలో శ్రీ దుర్గామాత అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రజా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, సర్పంచ్‌లు కళావతి, రాజవ్వ, ఉప సర్పంచ్‌లు పుట్టపాక తిరుపతి, ప్రభాకర్, వార్డు సభ్యులు ముత్తె కుమారస్వామి, ఆత్రం భీంరావు, సోయం లచ్చుబాయి, తట్ర శంకర్, ఎర్రం లావణ్య మల్లేష్ చీటి సత్యం రావు, ముత్తే రాజన్న, నెల్కి సుభాష్, నలిమెల అశోక్, రవీందర్, మాడ దయాకర్, మర్సుకోల్ల లచ్చు పటేల్, పొన్నం శ్రీనివాస్, అదే శేఖర్, మడిపల్లి సాగర్, సునీల్, దావూద్ ఖాన్, ఖాదర్, పోదేటి లక్ష్మణ్ గౌడ్, సాదిక్, ఇమ్రాన్, ఎర్రం మల్లేష్, బోడకుంట కిషన్, బోడకుంట మల్లేష్, లక్కాకుల రాజశేఖర్, ఇండ్ల నగేష్, అలిశెట్టి భాస్కర్, జెల్లపెల్లి శ్రీనివాస్, అర్షం రమేష్, లక్ష్మీరాజం, రవి గౌడ్, దుర్గం శంకర్, జాడి సాయి, బోడకుంట మహేందర్, పాలకుర్తి ప్రభాకర్, మంత్రి శ్రీనివాస్, దార శ్రీనివాస్, యూసుఫ్, అబ్దుల్లా, అలీం, సురేష్, యెల్లయ్య, సింగం తిరుపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై విమర్శలు మాని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి




ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13,( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు, రైతులస మస్యలు, వ్యవసాయ దిగుబడుల తగ్గదల వంటి అనే క సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంటే, వాటిపై దృష్టి సారించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ (సర్) అంశంపై రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ఎన్నికల సం ఘం నిర్వహణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన విషయాన్ని ముఖ్యమంత్రి, మంత్రులు గుర్తుంచు కోవాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు ఎన్నికల సంఘం నిర్వహణపై విశ్వాసం ఉండి, రాజకీయంగా ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు అదే వ్యవ స్థను విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల ద్వారానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చే స్తూ, ఎన్నికల సంఘం పై విశ్వాసం లేదని భావిస్తే ము ఖ్యమంత్రి, మంత్రివర్గం తమ వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేయడం కంటే, ప్రభుత్వం తన పాలనలోని లోపా లను సరిదిద్దుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్నికల సంఘంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. విదేశీశక్తుల ప్రభావానికి కాంగ్రెస్ పార్టీ లోనవుతోందా అనే అనుమానాలకు ఆ పార్టీ సమాధానం చెప్పాలని ప్ర శ్నించారు. సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం వంటి రాజ్యాం గబద్ధ సంస్థలపై రాజకీయ విమర్శలు చేయడం కంటే, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల గౌరవం, పారదర్శకత, బాధ్యతాయుతమైన వైఖరిని ప్రదర్శించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న నకిలీ, డూప్లికేట్ ఓట్లనుతొ లగించడం, మరణించిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం, అర్హులైన ఓటర్లందరికీ జాబితాలో స్థానం కల్పించడం వంటి అంశాల ద్వారా ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమే ఎస్ ఐఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విదేశీ పౌరుల కు సంబంధించి చట్టబద్ధమైన అర్హతల పరిశీలన కూడా నిబంధనల ప్రకారమే జరగాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పుల్లేకుండా ఉండటం ప్రజాస్వామ్యానికి అవసరమ ని పేర్కొంటూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియను వ్యతిరేకించే ముందు దాని ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనపై విమర్శలు చేయడం కంటే, ప్రభుత్వం తన బాధ్యతలను సమర్థంగా నిర్వహించడంపై దృష్టి పెట్టాలి" అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు. కార్యక్రమంలో బిజెపి నాయ కులు. జోగు రవి, కృష్ణ యాదవ్, ఆకుల ప్రవీణ్. రఘు పతి. శ్రీకాంత్, గంట జీవన్, సాయి, సుభాష్, సతీష్, ధోని జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బతుకమ్మ వీడియో పోటీలు




దండేపల్లి,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి): ఆదర్శ కళాసమితి ఆధ్వర్యంలో ఈనెల 16న మంచిర్యాల జిల్లా స్థాయి బతుకమ్మ సంబరాల వీడియో పోటీలు నిర్వహించనున్నట్లు ప్రోగ్రామ్ డైరెక్టర్ లింగంపెల్లి రాజలింగం తెలిపారు. సొంత ఊరిలో బతుకమ్మ ఆడుతున్న దృశ్యాలను 3 నిమిషాల నిడివితో అడ్డంగా రికార్డు చేసి 9908303913 నంబరుకు వాట్సాప్ చేయాలని సూచించారు. పోటీలో పాల్గొనే బృందంలో కనీసం ఆరుగురు సభ్యులు ఉండాలని పేర్కొన్నారు. ఎంట్రీలను ఈనెల 15న సాయంత్రం 5 గంటలలోపు పంపాలని స్పష్టం చేశారు. విజేతలకు ఈనెల 18న ఉదయం 11 గంటలకు దండేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన బృందాలకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా నగదు, పట్టు చీరలు అందజేసి సన్మానిస్తామన్నారు. ఇతర వివరాలకు 9908303913, 9494600106 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

ప్రజలందరికీ దుర్గా నవరాత్రి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

దుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి) దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని దుర్గా నగర్ లో గల దుర్గా ఆ లయంలో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యే క పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దుర్గా నవరాత్రి శుభాకాంక్షలు తెలియ జేశారు. నవరాత్రిత్ర ఉత్సవాలను భక్తి పరవశంతో, ఆనం దోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చ కులు జిల్లా ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికి, సత్క రించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు అమ్మ వారి తీర్థప్రసాదా లను అందజేశారు.

# దసరా నవరాత్రుల్లో శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి ఊరేగింపు

**మంగళ హారతులతో నీరాజనాలు**



**ఖానాపూర్ అక్టోబర్ 13( ప్రజా జ్యోతి)** నవరాత్రులు సందర్భంగా మంగళవారం సాయంత్రం ఖానాపూర్ పట్టణంలోని శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ఉత్సవ విగ్రహాల సేవ ఊరేగింపు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు అర్చకులు చక్రపాణి నరసింహామూర్తి భక్తాదులచే మేల తాలాలతో పురవీధుల్లో మూడవ రోజు సాయంత్రం ఏడు గంటలకు స్వామివారిని సేవ పల్లకిలో అలంకరించి దేవస్థానం ప్రాంగణం నుండి లారీ అడ్డ,శాంతినగర్ చౌరస్తా మీదుగా శివాజీ నగర్ సాయి నగర్ శ్రీరామ్ నగర్ వరకు కొనసాగింది మహిళా భక్తులు దారి పొడవునా మంగళహారతులు అర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు తిరిగి శ్రీరాంనగర్ నుండి అంగడి బజార్ పోలీస్ పోలీస్ స్టేషన్ మీదుగా తెలంగాణచౌక్ నుండి తిరిగి దేవస్థానం ఆలయ ప్రాంగణం చేరుకుంది తొమ్మిది రోజులు వివిధ వీధుల్లో జరిగే ఈ కార్యక్రమం లో మంగళవారం తో మూడో రోజుకు చేరుకుంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వేద పండితులు నరసింహ మూర్తి అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న తిరుపతి రామ్ లక్ష్మణ్ ఎన్నం అంజయ్య శ్రీ పురంబదూరు చైతన్య తుమ్మనపల్లి లక్ష్మణ్ సుధాకర్ ఎర్రన్న నడిమట్ల రమేష్ డాక్టర్ రాము తదితరులు స్వామివారి సేవ పల్లకి వెంట బయలుదేరారు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సేవ పల్లకి వివిధ వీధుల్లోని మన ఇంటి పరిసర ప్రాంతాలకు ఊరేగింపుగా వస్తున్నందున స్వామివారి దర్శించుకుని పునీతులు కావాలని కోరారు

# కుప్టి ఘాట్‌పై మృత్యుఘంటికలు.. రోజుకో ప్రమాదం!





## --లారీ ఢీకొని కారు ధ్వంసం..

## తృటిలో తప్పిన ప్రాణాపాయం

**నేరడిగొండ, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** కుప్టి ఘాట్ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఈ మార్గంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు ప్రయాణికులను తీవ్ర భయాందోళనల కు గురిచేస్తున్నాయి. తాజాగా మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. అయితే కారులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉట్నూర్ పట్టణానికి చెందిన కేదేశ్వర్‌తో పాటు మరో ముగ్గురు పని నిమిత్తం భైంసా పట్టణానికి వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి ఉట్నూర్‌కు కారులో వస్తుండగా కుప్టి ఘాట్ వద్ద ఎదురుగా వేగంగా వచ్చిన లారీ వారి కారును బలంగా ఢీకొట్టింది. అనంతరం ఆగకుండా వెళ్లిపోయింది. ప్రమాదానికి గురైన కారు నంబర్ 02 7465లిగా స్థానికులు తెలిపారు.లారీ ఢీకొట్టడంతో కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిని పూర్తిగా ధ్వంసమైంది. అయితే కారులో ఉన్న నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన మరోసారి కుప్టి ఘాట్ రహదారి భద్రతపై ఆందోళన కలిగిస్తోంది.కుప్టి ఘాట్ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి కారణమైన లారీని గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సోనాల మండల విద్యాభివృద్ధికి మరో ముందడుగు -- తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరుపై హర్షం



**సోనాల, అక్టోబర్ 13 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడం ఎంతో సంతోష కరమైన విషయమని పేర్కొంటూ, ఈ పాఠశాల మంజూరుకు కృషి చేసిన సోయం బాపురావు కి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న. సోనాల టౌన్ ప్రెసిడెంట్ కసిరే పోతన్న పాల్గొన్నారు. సోనాల మండల ప్రజల చిరకాల ఆకాంక్షకు అనుగుణంగా ఈ పాఠశాల మంజూరు కావడం ఆనందదాయకం ఇందుకు కృషి చేసిన సోయం బాపురావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ నిర్ణయానికి సహకరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, పాఠశాల నిర్మాణం, అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం వంటి తదుపరి ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు వీలైనంత త్వరగా విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## దండారి--గుస్సాడి ఉత్సవాలకు రూ.1.50 కోట్ల నిధులు

**ప్రభుత్వ నిర్ణయంపై డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హర్షం**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దండారి--గుస్సాడి ఉత్సవాల నిర్వహణ కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రభుత్వం రూ. 1.50 కోట్ల నిధులు మంజూరు చేయడంపై కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులు ఆదివాసీల సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తాయని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా ఆదివాసీ గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా నిర్వహించే దండారి--గుస్సాడి ఉత్సవాలు వారి సంస్కృతి, కళలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలుస్తాయని సుగుణక్క తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాలను కాపాడి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉత్సవాల నిర్వహణకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి మారుపేర్ల సమస్యకు 15 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం

**డిప్యూటీ సీఎం హామీపై హర్షం**

**బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు**

**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి మారుపేర్ల సమస్యను 15 రోజుల్లో పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇవ్వడంపై సింగరేణి మారుపేర్ల బాధితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లక్కా శ్రావణ్ గౌడ్ హర్షం మంగళవారం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల కారణంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సింగరేణి కార్మికుల పిల్లలకు న్యాయం జరిగే దిశగా హామీ ఇవ్వడం అభినందనీయమని పేర్కొంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.మారుపేర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ జనక్ ప్రసాద్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సమస్య పరిష్కారానికి సహకరించిన మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులందరికీ సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల కారణంగా ఉద్యోగాలు పొందలేక అనేక బాధిత



కుటుంబాలు తీవ్ర నిరీక్షణలో ఉన్నాయని లక్కా శ్రావణ్ గౌడ్ పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆయా కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురింపజేసిందన్నారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్న హామీని అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి అర్హులైన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. బాధిత కుటుంబాల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలికి వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ, అందరి సమష్టి కృషితో త్వరలోనే బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 257 వ లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ ప్రాజెక్టులో భాగంగా



**నిరుపేద మధ్య తరగతి ప్రజలకు కాగజ్నగర్ రైల్వే స్టేషన్ లో ఈ నెల 16 తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు ఉచిత వైద్య సేవలు శస్త్ర చికిత్సలు నిర్వహణ**

**కంటి,చెవి,ఎముకలు, ప్లాస్టిక్, సర్జరీ దంత వైద్య సేవలతో పాటు మహిళలకు గర్భాశయ సంబంధిత సమస్యలు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది:**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత:**

**అక్టోబర్13,సిర్పూర్–టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ (టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ పట్టణంలో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 257 వ లైఫ్ లైన్ ఎక్స్ప్రెస్ ప్రాజెక్టులో భాగంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, అవసరమైన శస్త్రచికిత్సలు అందించేందుకు సిర్పూర్--కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఈ నెల 16 నుంచి లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. నవంబర్ 5 వరకు జరిగే ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత కోరారు.ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 257వ లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్టులో భాగంగా కంటి, చెవి, ఎముకలు, ప్లాస్టిక్ సర్జరీ, దంత వైద్య సేవలతోపాటు మహిళలకు గర్భాశయ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలుఈ నెల 16 నుంచి 21 వరకు కంటి పరీక్షలు, 17 నుంచి 22 వరకు కంటి శస్త్ర చికిత్సలు చేపడతారని అదేవిధంగా 22 నుంచి 27 వరకు చెవి పరీక్షలు, 23 నుంచి 28 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని అన్నారు. 28 నుంచి 31 వరకు ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీ విభాగాల్లో పరీక్షలు, 29 నుంచి నవంబర్ 1 వరకు అవసరమైన శస్త్రచికిత్సలు చేస్తారని తెలిపారు. నవంబర్ 1 నుంచి 5 వరకు దంత వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.మహిళలకు ఈ నెల 16 నుంచి 21 వరకు గర్భాశయ సమస్యలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.సంబంధిత ఆరోగ్య సమస్యలున్న వారు ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డులతో నిర్ణీత తేదీల్లో శిబిరానికి హాజరుకావాలని జిల్లా పాలనాధికారి కె.హరిత సూచించారు. రోగితో పాటు ఒక సహాయకు డికి మాత్రమే అనుమతి ఉంటుందని జిల్లా కలెక్టర్ హరిత తెలిపారు మరిన్ని వివరాలకు 7039673973 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ధర్మారం కోతి దేవుని ఆలయం వద్ద నూతన సినిమా చిత్రీకరణ



**లక్ష్మణ చాంద, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**మండలంలోని ధర్మారం కోతి దేవుని ఆలయం డైరెక్టర్ నల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్మించే జి నెట్ వర్క్ నిర్మించే ఎంటర్ టైన్మెంట్ సినిమా రోరింగ్ స్టార్ రోషన్ బాబు సినిమాను చిత్రీకరిస్తున్నారు. ఈ ధర్మారం గ్రామ సర్పంచ్ బుర్మమ్ముత్యం, పీచర గ్రామ సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, చామనపల్లి గ్రామ సర్పంచ్ ఐట్ల లక్ష్మీ సుదర్శన్ సినిమా క్లాప్ కొట్టి సోమవారం రోజున ప్రారంభించారు. సినిమాను సినిమాలు ఇందులో నటీనటులు బలగం సినిమా మురళీధర్ గౌడ్, జబర్దస్త్ కొమరయ్య, నటులు అభిరామ్, మురళి, యాంకర్ రాములమ్మ, అభినవ్ గోమాతం, మిర్చి కిరణ్, జై రామ్, కుమారి,సహార్, త్రిషోల్ ముఖ్య తారాగణం ఈ సినిమాలో పాల్గొన్నారు. ఈ చిత్రీకరణ చామనపల్లి, ధర్మారం ప్రాంతాలలో వారం రోజులపాటు సినిమా చిత్రీకరణ జరుగుతుందని సినిమా డైరెక్టర్ నల్ల శ్రావణ్ కుమార్ అన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి అరిగెల ఆర్థిక సాయం

**గాంధీ ఆసుపత్రిలో బాజీరావుకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**




**ఆసిఫాబాద్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెటుకుల బాజీరావుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వర రావు ఆర్థిక సాయం అందించారు. ఆసిఫాబాద్ మండలం భాగ్యనగర్ కాలనీకి చెందిన బాజీరావు ఈ నెల 8న ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న అరిగెల నాగేశ్వరరావు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆర్థిక సాయం అందించి బాధితుడికి ధైర్యం చెప్పారు.

## దుర్గామాత భక్తుల పాదయాత్ర



**లక్ష్మణ చాంద, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** మండలంలోని నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామానికి చెందిన దుర్గామాత భక్తులు నిర్మల్ నందిగుండం దుర్గామాత ఆలయం వరకు మంగళవారం రోజున పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.

# 21 నుంచి పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

## అమరవీరుల త్యాగాల స్మరణకు ప్రత్యేక కార్యక్రమాలు

**ఆసిఫాబాద్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 నుంచి 31 వరకు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ వెల్లడించారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఈ నెల 21న అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఘనంగా నివాళులర్పించనున్నారు.పోలీసుల సేవలు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు యువతను సామాజిక బాధ్యత దిశగా ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలకు పోలీస్ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించి వారికి సంఘీభావం తెలపనున్నారు.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

విద్యార్థులు, పోలీసు అధికారులకు తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్ర; మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర అంశాలపై పోటీలు ఉంటాయి. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు సోషల్ మీడియా దుర్వినియోగం నివారణ, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో వ్యక్తిగత పాత్ర వంటి అంశాలను కేటాయించారు.కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి అధికారులకు ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, సోషల్ మీడియా వినియోగంపై; ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులకు ప్రజల మన్ననలు పొందేందుకు పోలీసుల కృషి, పోలీసు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై పోటీలు నిర్వహించనున్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు.

**ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు**

జిల్లాలోని విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించను



న్నారు. పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు తదితర అంశాలపై ఫొటోలు, వీడియోలు రూపొందించవచ్చు. షార్ట్‌ఫిల్మ్ నిడివి మూడు నిమిషాలకు మించకూడదు.పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫొటోలు, వీడియోలను ఈ నెల 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ ఐటీ కోర్ కోఆర్డినేటర్‌కు 871-267-0527 నంబర్ ద్వారా అందజేయాలని ఎస్పీ సూచించారు. ఉత్తమంగా ఎంపికైన ఫొటోలు, వీడియోలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 31 వరకు బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలను వివరించే పాటల కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల సంస్మరణ బ్యానర్లు ఏర్పాటు చేయనున్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఎస్పీ కోరారు.

# పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలి

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**కళ్యాణలక్ష్మి ఆర్థిక సహా యం చెక్కుల పంపిణీ**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ మంద చేస్తున్నసం క్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చ ర్యలు తీసుకోవాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ హాల్‌లో నిర్వహించిన కళ్యా ణలక్ష్మి చెక్కుల పంపిణీ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ప్రయోజనాలుల బ్ధిదారులకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించా రు. కళ్యాణలక్ష్మి ఆర్థిక స హాయం చెక్కుల కోసం నెలల తరబడి వేచి చూసే పరిస్థితి ఉండ కూడదని, దరఖాస్తు పరిశీలనతో పాటు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన లబ్ధి దారులకు వారం రోజుల్లోనే చెక్కులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల కోసం ఉద్దే శించినవని, వాటి అమలులో అధికారులు మానవ తా దృక్పథంతో వ్య వహరించాలని అన్నారు. ముఖ్యంగా తహసీ ల్దార్లు లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, దరఖాస్తుల పరిష్కా రంలో చొరవ చూపాలని సూచించారు.కొందరు మధ్యవర్తులు ప్రభుత్వ పథకాల ప్ర యోజనాలు ఇప్పిస్తామంటూ లబ్ధిదారులను



ఇబ్బం దులకు గురి చేస్తున్నట్లు త మ దృష్టికి వస్తోందని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఎలాంటి అనవసర ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మధ్యవర్తుల ప్ర మేయానికి తావులేకుండా పారదర్శకంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ అర్బన్‌కు చెందిన 16 6 మంది, ఆదిలాబాద్ రూరల్‌కు చెందిన 45 మంది,మా వల మండలానికి చెందిన10 మంది లబ్ధిదారులు ఎమ్మె ల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకు న్నారు. మొత్తం 221 మంది లబ్ధిదారులకు చెక్కులు పం పిణీ చేశారు. పేద కుటుంబా లకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం సకాలంలో అందినప్పుడే ఆపథకం యొక్క నిజమైన లక్ష్యం నెర వేరుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.

## జలసిరి పనుల పురోగతిపై సమీక్ష

**కూలీలకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి**



**కెరమెరి , అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** జలసిరి పనులను వేగవంతం చేయడంతో పాటు కూలీలకు మెరుగైన పనిదినాలు కల్పించి, పని ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు అందించాలని జెడ్పీ సీఈవో అధికారులకు సూచించారు. ఈ అంశాలపై మంగళవారం (వి బి జి రాంజీ) సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు జలసిరి పనుల పురోగతి, కూలీలకు పని కల్పించడం, పని ప్రదే శాల్లో వారికి అవసరమైన సౌకర్యాల ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. పనుల అమలులో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశం లో సూపరింటెండెంట్, ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ లు), ఫీల్డ్ అసిస్టెంట్లు (ఎఫ్ఏలు), ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్కల్‌లో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి హనుమత్ వాహన సేవ



**మామడ అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా పొన్కల్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి వారిని హనుమత్ వాహనంపై అధిష్ఠింపజేసి భక్తిశ్రద్ధలతో ఊరే గింపు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తజనుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్వామివారి కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.

## సోనాల మండలంలో ఉత్సాహంగా ఇంకుడు గుంతల నిర్మాణం

**-- భూగర్భ జలాల పరిరక్షణే ధ్యేయం**



**సోనాల, అక్టోబర్ 13 ( ప్రజాజ్యోతి):** సోనాల మండలంలో వర్షపు నీటిని సంరక్షించి, భూగర్భ జల మట్టాలను పెంచే లక్ష్యంతో 'ఇంకుడు గుంతల నిర్మాణం' కార్యక్రమం జోరుగా సాగుతోంది. నీటి ఎద్దడిని నివారించడానికి మరియు భవిష్యత్ తరాలకు తాగు, సాగునీటి కొరత లేకుండా చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారు. ఇందులో భాగంగా సాకేర, పారిడి, సోనాలలో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

# ప్రజల కోసం..ప్రగతి కోసం..
# మేయర్ అభివృద్ధికి ముందడుగు

**...32వ డివిజన్‌తో పాటు మంచిర్యాల కార్పొరేషన్‌లోని 60 డివిజన్ల అభివృద్ధి నా బాధ్యత**

**....మేయర్ ధరణి మధుకర్ వెల్లడి**



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,32వ డివిజన్ కార్పొరేటర్ ధరణి మధుకర్ పేర్కొన్నారు.తన డివిజన్ అభివృద్ధితో పాటు కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

**పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

తన డివిజన్‌లో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మేయర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సుమారు 40 ఇళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు.వీటిలో 25 ఇళ్లు పూర్తిచేశామని,మరో 15 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నట్లు వివరించారు.అదేవిధంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సుమారు 160 రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు.

**సొంత ఖర్చులతో హనుమాన్ షెడ్ నిర్మాణం**

డివిజన్‌లోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన సొంత ఖర్చులతో రూ.5 లక్షలతో వీరాంజనేయ స్వామి షెడ్‌ను నిర్మించి నట్లు మేయర్ ధరణి మధుకర్ వెల్లడించారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సైతం తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

**49 మంది దివ్యాంగులకు పింఛన్ల మంజూరు**

డివిజన్ పరిధిలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న 49 మందికి సంబంధించి విచారణ పూర్తయి,పింఛన్లు మంజూరైనట్లు తెలియడంతో సంతోషం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**తీగలపహాడు వాగుకు సీసీ డ్రైనేజీ**

తీగలపహాడు వాగు పరిసరాల్లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సీసీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ తెలిపారు. ఇందుకు సుమారు రూ.కోటి నిధులు అవసరమవుతాయని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో నిధుల సమీకరణకు కృషి చేసి,డ్రైనేజీ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.అదేవిధంగా సీసీ కార్నర్ ప్రాంతంలో బస్టాప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు ప్రయాణికుల కు ఇబ్బందులు లేకుండా చూడటమే లక్ష్యమని పేర్కొన్నారు.

**11 కేవీ విద్యుత్ లైన్ మార్పునకు కృషి**

డివిజన్ పరిధిలోని 11 కేవీ విద్యుత్ లైన్ కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ధరణి మధుకర్ తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్‌ను అక్కడి నుంచి తొలగించాలని 20 ఏళ్ళ ప్రజల ఆశ అని విద్యుత్ లైన్ తొలగించి ప్రజల మన్ననలు పొందామని పునరుద్ఘటించారు.

**రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు**

డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టినట్లు మేయర్ తెలిపారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సహకారంతో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.డ్రైనేజీ నిర్మాణా ల కోసం డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి సుమారు రూ.1.60 కోట్లతో చేపట్టే పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నట్లు వివరించారు. అదేవి ధంగా ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి రూ. 40 లక్షలతో పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపా రు.టీయూఎఫ్ఐడీసీ నిధులతో సుమారు రూ.49 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మించినట్లు పేర్కొన్నారు.సీసీ కార్నర్ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్స్‌ను సైతం నిర్మించినట్లు వివరించారు.

**మేయర్‌గా మరింత బాధ్యతతో పనిచేస్తా**

ప్రజలు తనపై నమ్మకంతో కార్పొరేటర్‌గా ఎన్నుకున్నారని,అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తనకు మేయర్ బాధ్యతలు అప్పగించడంతో మరింత బాధ్యత పెరిగిందని ధరణి మధుకర్ తెలిపారు.తన 32వ డివిజన్ అభివృద్ధితో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్ల ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని పదవిగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానని,ప్రజా సంక్షేమం,మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతానని మేయర్ ధరణి మధుకర్ స్పష్టం చేశారు.

# లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి)** పక్క ప్రణాళికలతో లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్ర మించాల నీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపుని చ్చారు. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో మంగళవారం ఎస్సై, కానిస్టేబు ల్ శిక్షణ అభ్యర్థులకు స్టడీ మెటీరియ ల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఐఎఫ్పి ప్యానెల్, వాటర్ ప్లాంట్ లను ఆయన ప్రారంభించారు. అనంతరం స్టడీ సర్కిల్ శిక్షణ తో కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అభ్యర్థి ఉమ భారతిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభ్యర్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమంత ప్పకుండా హాజరవుతూ, అదే ఎనర్జీ మూమెంటమ్‌ను మెయింటైన్ చేయాలని సూచించారు. ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షను ప్రతి ఒ క్కరూ సాధించడంతో పాటు, ఫిజికల్ ఈ వెంట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పోలీసు శాఖ సహకారంతో మంచి శిక్షణ పొందాలని, కేవలం ఎక్కువ కంటెంట్ చదవడం కంటే లిమిటెడ్ కంటెం ట్‌ను పదే పదే రివిజన్ చేయడం, ప్రీవియస్ ఇయర్ మోడల్ క్వశ్చన్ పేపర్లను ప్రాక్టీస్ చేయడం ద్వారానే విజయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం తరపున అవ సరమైన అన్ని సదుపా యాలను కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరు విజేతలుగా నిలవాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సోనియా, బీసీ,ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్, రమేష్, అధ్యాపకులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి అరిగెల ఆర్థిక సాయం



**గాంధీ ఆసుపత్రిలో బాజీరావుకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**

**ఆసిఫాబాద్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెటుకుల బాజీరావుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వర రావు ఆర్థిక సాయం అందించారు. ఆసిఫాబాద్ మండలం భాగ్యనగర్ కాలనీకి చెందిన బాజీరావు ఈ నెల 8న ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న అరిగెల నాగేశ్వరరావు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆర్థిక సాయం అందించి బాధితుడికి ధైర్యం చెప్పారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలకు రూ.3.50 కోట్లు మంజూరు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు**

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చొరువతో**

**1.50కోట్లు దండారి గుస్సాడీ నృత్య లకు నిధుల మంజూరు**

**హర్షించిన ఆదివాసులు**



**ఖానాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ కృషితో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గ్రామాల్లో దండారి--గుస్సాడీ నృత్య ఉత్సవాల నిర్వహణకు రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన జాతరలు, ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.3.50 కోట్లు కేటాయించగా, అందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రూ.1.50 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల ఆదివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయా ల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, దండారి--గుస్సాడీ వంటి తరతరాల వారసత్వ కళారూపాలకు మరింత ప్రోత్సాహం అందించేలా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేసిన కృషి ఈ నిధుల మంజూరులో కీలకంగా నిలిచింది. ఆదివాసీల పండుగలు, సంప్రదాయాలు వైభవంగా కొనసాగేందుకు ఈ నిధులు దోహదపడనున్నాయి.ఆదివాసీల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, సంబంధిత శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఆదివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

# ఐటీ టవర్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి)** అప్పటి బీఆర్ఎస్ ప్రభు త్వం నిరుద్యోగుల కు ఉపాధి కల్పించేందుకు అదిలాబా ద్ లో నిర్మించిన ఐటీ టవర్ ను ప్రారంభోత్సవం చేయడా నికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ల క్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న ఆరో పించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవా ల్లో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో పార్టీ నాయ కులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్‌ను సంద ర్శించారు. గత పదేళ్ల బీ ఎస్ పాలనలో జిల్లాలో చే పట్టిన అభివృద్ధి కార్యక్ర మాలు, నీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, ఆరోగ్యం, రవాణా సౌకర్యం, రైతు సంక్షేమం, అనే గ్రామాలలో పట్టణాలలో మౌలిక వసతులు పంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా జోగు రామ న్న మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నీటి ప్రాజె క్టులు, తాగునీరు, విద్య,వైద్యం, రహదారులు, మౌలిక సదుపాయాలు యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చిందని అన్నారు. జిల్లాలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకా శాలు కల్పించాలనే లక్ష్యంతో మూడు ఎకరాల భూమితో పాటు సుమారు రూ.40 కోట్ల వ్యయంతో ఐటీ టవర్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ టవర్ ప్రారంభం, కార్యకలాపాల నిర్వహణపై



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే లు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కేవలం కమిషన్లు వచ్చే ప్రాజెక్టు లకే పరిమితం కాకుండా, నిరుద్యోగ యువత భవిష్య త్తుకు ఉపయోగ పడే ఐటీ టవర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఐటీ టవర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే స్థానిక యువ తకు సుమారు రెండు వేల ఉద్యోగ అవకాశాలు లభించే అవ కాశం ఉందని జోగు రామన్న పేర్కొన్నారు. ఈ అంశం పై పలుమార్లు ఐటీ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం తో పాటు లేఖలు కూడా రాసినట్లు తెలిపారు. అయిన ప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నా రు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలకు తాగునీరు, రైతులకు సాగునీరు, రవాణా సౌక ర్యాలు, ఉన్నత విద్య,



సంక్షే మ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. కేసీ ఆర్ నాయకత్వంలోని గత పదేళ్ల పాలనలో జిల్లాలో జరిగిన అభివృ ద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటు న్నారని, ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడు తుందని అన్నారు. దశా బ్ది ఉత్సవాల ద్వారా గత ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజ ల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వ నిర్ల క్ష్యాన్ని ఎత్తిచూ పుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు అజయ్, ఫ్లోర్ లీడర్ వెనగంటి ప్రకాష్, యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, చందాల రాజన్న, స్వరూ ప రాణి, సాజిదొద్దీన్, సలీం వెంకటేష్, గంద్రత్ రమేష్, దాసరి రమేష్, దమ్ముపాల్, కొండ గణేష్, అన్నెల వసం త్, పవన్ నాయక్, ఏజాజ్, బుట్టి శివ, దివిటి రాజు, ప్రశాంత్, కరుణ, ఉమా మహే శ్వరి తదితరులు పాల్గొన్నా రు.

# ఆదిలాబాద్‌లో వైభవంగా బతుకమ్మ సంబురాలు





**మహిళలదే సమాజంలో కీ లక పాత్ర**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాంస్కృ తిక ప్రతీక అయిన బతుక మ్మ సంబురాలు ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యా యి. స్థానిక ఇందిరా ప్రభు త్వ జూనియర్ కళాశాల బా లికల పాఠశాలలో ఎస్సీ, బీ సీ, పాఠశాల విద్యా, ఇంట ర్మీడియట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ రా జర్షి షా, ఆదిలాబాద్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి సంబురాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా ప్రజలకు కలెక్ట ర్ బతుకమ్మ, నవరాత్రి ఉ త్సవాల శుభాకాంక్షలు తెలి పారు. పూలను దైవంగా భా వించి పూజించే అద్భుతమై న సంస్కృతి మన బతుక మ్మ పండుగ సొంతమని, ప ట్టణాలు, గ్రామాల్లో ఈ వేడు కలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నా రని ఆయన కొనియాడారు. సమాజంలో కుటుంబ నిర్మా ణం నుంచి ప్రతి రంగంలో నూ మహిళలదే కీలక పాత్ర అని, తల్లిగా, బిడ్డగా వారు నిర్వహించే బాధ్యతలు అ మూల్యమైనవని పేర్కొన్నా రు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఇలాంటి సాంస్కృతిక వేడుకలను మున్ముందు మరింత ఘనం గా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మహిళ లతో కలిసి అతిథులు బతు కమ్మ పాటలకు తన్మయంతో ఆడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డి.ఆర్.ఓ. స్రవంతి, మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూష, ఎ స్సీ కార్పొరేషన్ ఈడి మనో హర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గ ణేష్, మైనారిటీ శాఖ అధికా రి కలిం, బిసి, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు సోని యా, సునీత కుమారి, ఇత ర అధికారులు, మహిళలు, విద్యార్థులు, అధ్యాపకు లు, తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేసి గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి)** యువత భవిష్యత్తుకు పెనుముప్పుగా విస్తరిస్తున్న గంజాయి సాగు, విక్రయాలు, అక్రమ రవాణాను పూర్తి స్థా యిలో అరికట్టడమే లక్ష్యం గా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి ర హిత జిల్లాగా తీర్చి దిద్దేందు కు, సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి భూతాన్ని అంతం చేసేందుకు అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, అటవీ, వ్యవసాయ శాఖలు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లావ్యా ప్తంగా సమస్యాత్మక ప్రాంతాలు, సరిహద్దు తనిఖీ కేంద్రా లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్పందించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గంజాయి కట్టడి విషయంలో పోలీస్ శాఖ రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గంజాయి విక్రయదారులు, సరఫరాదారుల పూర్తి వివరాలు సేకరించి పీడీ యాక్ట్‌తో సహా కఠిన కేసులు నమోదు చేస్తామ న్నారు. విద్యార్థులు, యువత ఈ వ్యసనాల బారిన పడకుండా పాఠశాలలు, కళా శాలలు, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. గంజాయి సాగుకు దూరంగా ఉండేలా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. గంజాయి అక్రమ రవా ణాపై ప్రజలు నిర్భయంగా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసాని చ్చారు. అనంతరం ఆహార భద్రత అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ.. జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఎలాంటి ఉపేక్ష ఉండదని, కల్తీ ఆహారం విక్రయించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిహెచ్ఎంహెచ్ఓ సాధన, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆహార భద్రత అధికారిణి బి.ప్రత్యూష, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఎగుమతికి తెలంగాణ ప్రణాళికలు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోనికొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యుఆర్‌సీ) 2026'లో ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకుముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధికవిలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు. గత సీజన్‌లో తెలంగాణలో 18.5మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగినసన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

# హైస్పీడ్ రైల్ కారిడార్ల చిచ్చు!

**హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ కారిడార్ల వ్యవహారం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ రగడకు కారణమవుతోంది. ఒకవైపు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసి, భూసేకరణకు హడావుడి చేస్తుంటే.. మరోవైపు అలైన్‌మెంట్ ఇంకా ఖరారే కాలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలు కేవలం సాంకేతిక లోపాలా లేక రాజకీయప్రయోజనాల కోసం చేస్తున్న వ్యూహాలా అనే అనుమానాలకు తావిస్తున్నాయి. తెలంగాణ మీదుగా ముంబై, బెంగళూరు, చెన్నైలకు హైస్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు కోసం గతంలో రైల్వే అధికారులతో అనేకదఫాలు చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన రైల్వే అధికారులు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని బహాదూర్‌గూడలో రైల్ హబ్ కోసం 400 ఎకరాలు కేటాయించడాన్నిప్రాథమికంగా ఖరారు చేసుకున్నారు. రాష్ట్ర కేబినెట్ సైతం దీనికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. అంతర్గతంగా మార్గాలను నిర్ణయించుకున్న అధికారులు, హాలియా వంటి పలు ప్రాంతాల్లో ఎరుపు,తెలుపు రంగులతో మార్కింగ్‌లు కూడా చేశారు. తెలంగాణ పరిధిలో ముంబై-పుణే కారిడార్ 93 కిలో మీటర్లు, హైదరాబాద్-బెంగళూరు 205 కిలోమీటర్లు, హైదరాబాద్-చెన్నై 180 కిలోమీటర్ల చొప్పునమార్గాలను ప్రతిపాదించారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పక్కనే వెళ్లేలా సవరణలు కూడా చేశారు. ఇదంతా సజావుగా సాగుతుందనుకున్నతరుణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ప్రకటన ఈ ప్రణాళికలన్నింటినీ ఒక్కసారిగా గందరగోళంలోకి నెట్టింది. కారిడార్ల అలైన్‌మెంట్ ఇంకా ఖరారు కాలేదని,భూసేకరణ చేయడం నిబంధనలకు విరుద్ధమని కేంద్ర మంత్రి స్పష్టం చేయడం వెనుక రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని,భూముల గుర్తింపు కోసం అధికారులను రంగంలోకి దించడం, దీనివల్ల ప్రజల్లో భయాందోళనలు తలెత్తడం రాజకీయంగా అధికార పార్టీకి ఇరుకును తెస్తోంది.

# అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**దిలావర్పూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలో రామ మందిరం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా, అన్నపూర్ణ దేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపారు. అన్నపూర్ణ దేవి అన్నదానానికి, ఆహార సమృద్ధికి ప్రతీకగా భక్తులు కొలుస్తారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఇంటా అన్నపూర్ణ కటాక్షం కలగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి మండపం భక్తి భావంతో అలరారగా, అమ్మవారి దివ్య అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని భక్తితో ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయి.

# అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**పొన్కల్‌లో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు --**

**అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**




**మామడ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామంలోని అంగడి బజార్ వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా, అన్నపూర్ణ దేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపారు. అన్నపూర్ణ దేవి అన్నదానానికి, ఆహార సమృద్ధికి ప్రతీకగా భక్తులు కొలుస్తారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఇంటా అన్నపూర్ణ కటాక్షం కలగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి మండపం భక్తి భావంతో అలరారగా, అమ్మవారి దివ్య అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని భక్తితో ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయి.